అన్నదాతకు రైతు భరోసా సాయం

- నేడు నిధులు విడుదల
- అనంతకు రూ.59.01 కోట్లు, శ్రీ సత్యసాయి జిల్లాకు రూ 55.9 కోట్లు
- పంటనష్ట పరిహారం అందేదెన్నడో . ?

ప్రజాశక్తి-అనంతపురం ప్రతినిధి

పిఎం కిసాన్ రైతు భరోసా మూడవ విడత డబ్బులతోపాటు వైఎస్ఆర్ సున్నావడ్డీ పథకం డబ్బులను బుధవారం నాడు రైతుల ఖాతాల్లో జమచేయనున్నట్లు ప్రభుత్వం ప్రకటించింది. ముఖ్యమంత్రి క్యాంపు కార్యాలయం నుంచి బటన్ నొక్కి నిధులను విడుదల చేయనున్నారు. అనంతపురం, సత్యసాయి జిల్లాలోనూ కలెక్టరేట్‌లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుంచి రెండు జిల్లాల కలెక్టర్లు వారివారి కార్యాలయాల్లో పాల్గొని బటన్ నొక్కి రైతుల ఖాతాల్లోకి డబ్బులు జమచేయనున్నారు.

అనంతకు రూ.59.01 కోట్లు, శ్రీ సత్యసాయి జిల్లాకు రూ 55.9 కోట్లు

అనంతపురం జిల్లాకు సంబంధించి 2,94,353 మంది రైతులకు 2023-24 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి పిఎం కిసాన్ మూడవ విడత కింద రైతులకు రూ.59.01 కోట్ల నిధులు విడదల చేయనున్నారు. పంటరుణం తీసుకుని ఈ క్రాప్ బుకింగ్ అయ్యి, సకాలంలో రుణం తిరిగి చెల్లించిన వారికి సున్నావడ్డీ పథకం కింద 2021 సంవత్సరంలో రబీలోనూ, 2022 ఖరీఫ్‌లో కలిపి మొత్తం 83,534 మంది రైతులకు రూ.17.25 కోట్లు నిధులు విడుదల చేయనున్నారు. ఇక సత్యసాయి జిల్లాకు సంబంధించి 2,79,580 మంది రైతులకు రూ.55.9 కోట్లు నిధులు పిఎం కిసాన్ కింద అందజేయనున్నారు. ఉదయం పది గంటలకు బటన్ నొక్కి పంపిణీ కార్యక్రమం ప్రారంభమవనుంది.

పరిహారం ఇవ్వాలి

చంద్రశేఖర్‌రెడ్డి, ఎపి రైతు సంఘం జిల్లా కార్యదర్శి.

గతేడాది ఖరీఫ్‌లో వర్షాభావంతో రైతులు తీవ్రంగా నష్టపోయారు. ఈ నష్టానికి సంబంధించి పరిహారం ఇవ్వాలి. సంక్రాంతి నాటికే ఇస్తామని ప్రకటించినప్పటికీ ఇవ్వలేదు. ఇప్పటికైనా ప్రభుత్వం రైతులకు నష్టపరిహారం ఇచ్చి ఆదుకోవాలి.

రైతు భరోసా, సున్నా వడ్డీ వచ్చినప్పటికీ గతేడాది పంటనష్టానికి సంబంధించి పరిహారం ఎప్పుడు వస్తుందోనని రైతులు ఎదురు చూస్తున్నారు. అనంతపురం జిల్లాలో రూ.250 కోట్ల మేరకు ఇన్‌పుట్ సబ్సిడీకి అధికారులు ప్రభుత్వానికి నివేదిక పంపించారు. కేంద్ర కరువు బృందాలు కూడా పర్యటించి వెళ్లాయి. ఇప్పటి వరకు పరిహారంపై మాత్రం ప్రకటన రాలేదు. మరికొన్ని రోజుల్లో ఎన్నికల నోటిఫికేషన్ వస్తే ఈ

పంటనష్ట పరిహారం ఎప్పుడో..!

పరిహారం సంగతి అటకెక్కే అవకాశం ఉందని రైతులు ఆందోళన చెందుతున్నారు. సంక్రాంతి నాటికే పరిహారాన్ని రైతులకు అందజేస్తామని ప్రభుత్వం ప్రకటించినప్పటికీ అమలు జరగేదు. ఇప్పటికైనా ప్రకటన చేసి పరిహారం అందివ్వాలని రైతులు అడుగుతున్నారు. ప్రభుత్వం ఎన్నికల్లోపు ప్రకటన చేస్తుందా లేదా అన్నది చూడాల్సి ఉంది.

పరిశ్రమ జీవనం.. భద్రత దయనీయం.!

- 'పురం' పారిశ్రామిక వాడలో వలస కార్మికుల కష్టాలు
- ఉక్కు పరిశ్రమల్లో నిరంతర ప్రమాదాలు
- కార్మికులు మృతి చెందినా...గాయపడినా బయటకు రాని వివరాలు
- మామూళ్ల మత్తులో కన్నెత్తి చూడని అధికారులు

శ్రమను నమ్ముకున్న కార్మికులు కుటుంబ పోషణ నిమిత్తం పొట్టచేతబట్టుకుని రాష్ట్రం గాని రాష్ట్రం వచ్చి పనులు చేస్తున్నారు. పరిశ్రమల్లో మలమలమండే అగ్నిని రగిల్చే బాయిలర్ల వద్ద ప్రతిక్షణం ప్రాణాలను అరచేతబట్టుకుని పనులు చేస్తుంటారు. ఇలా 'పురం' పరిధిలో సడ్లపల్లి, తూమకుంట, గోళాపురం, కొట్నూరు పారిశ్రామిక వాడల్లో వేలాది మంది కార్మికులు పనులు చేస్తున్నారు. ఈ పారిశ్రామికవాడల్లో దాదాపు 125 నుంచి 200 పరిశ్రమలు ఉన్నాయి. వీటిలో కేవలం ఉక్కు, రసాయన పరిశ్రమలు 40 వరకు ఉన్నాయి. ఇందులో పనులు చేస్తున్న వారందరూ కూడా బయట రాష్ట్రాలకు చెందిన కార్మికులే ఎక్కువగా ఉంటారు. ఒక్కో సమయంలో బాయిలర్ల వద్ద ప్రమాదాలు జరిగి కార్మికులు మరణిస్తున్నారు. చాలా మంది గాయపడతున్నారు. ప్రమాదాలు జరిగినా పరిశ్రమల యాజమాన్యం విషయాన్ని బయటకు పొక్కనివ్వడం లేదు. వీటిపై నిఘా ఉంచి కార్మికుల భద్రతను పరిరక్షించాల్సిన అధికారులు మామూళ్ల మత్తులో జోగుతున్నారనే విమర్శలు ఉన్నాయి.

'పురం' పారిశ్రామిక వాడలోని ఉక్కు పరిశ్రమలో సంభవించిన అగ్ని ప్రమాదం(ఫైల్ ఫొటో)

ప్రజాశక్తి-హిందూపురం

హిందూపురం మండలంలోని పారిశ్రామిక వాడ, పెనుకొండ రోడ్డు పరిగి మండలం మదుగిరి రోడ్డులో దాదాపు 20 నుంచి 25 ఉక్కు పరిశ్రమలు ఉన్నాయి. ఈ పరిశ్రమలు ప్రమాదాలకు నిలయంగా మారాయనే విమర్శలు ఉన్నాయి. ఇక్కడ ఎప్పుడు ఏ ప్రమాదం ముంచుకొస్తుందో ఆ పరిశ్రమల్లో పనిచేసే కార్మికులకే అర్థం కావడం లేదు. పరిశ్రమల్లో పనిచేసే కార్మికులంతా బీహార్, ఉత్తర్‌ప్రదేశ్, జార్ఖండ్, ఒరిస్సా తదితర రాష్ట్రాలకు చెందిన వారు ఎక్కువగా ఉంటారు. ఏ పరిశ్రమల్లో ఎంత మంది కార్మికులు పనిచేస్తున్నారన్న విషయాలను సైతం ఉక్కు పరిశ్రమల యాజమాన్యాలు గోప్యంగా ఉంచుతున్నారు. ప్రమాదాలు సంభవించి కార్మికులు మృతి చెందినప్పటికి వారి వివరాలను మాత్రం బయటకు పొక్కనివ్వడం లేదు. పలు పరిశ్రమల్లో ప్రమాదవశాత్తు కార్మికులు మృతిచెందినా వారి వివరాలను బయటకు తెలియనివ్వకుండా మాయ చేస్తున్నారనే విమర్శలు వినిపిస్తున్నాయి. ప్రమాదాలు జరిగినప్పుడు గాయపడిన వారిని స్థానిక ప్రభుత్వాసుపత్రికి తీసుకుని వస్తే జరిగిన ప్రమాదాలు బయటకు తెలుస్తాయన్న ఉద్దేశంతో వారిని ఎవరికీ తెలియనివ్వకుండా చికిత్స పేరుతో కర్నాటక రాష్ట్రం గౌరిబిదనూరుకు తీసుకెళ్లి అక్కడ వైద్య సేవలను అందిస్తున్నారు.

ప్రమాదకరంగా పనులు

ఉక్కు పరిశ్రమల్లో కార్మికులు ఎలాంటి రక్షణ లేకుండా బాయిలర్ వద్ద పనులు చేస్తున్నారు. బాయిలర్లలో కొన్ని వేల డిగ్రీల ఉష్ణోగ్రత ఉంటుంది. ఆ ప్రదేశంలో దాదాపు 30 నుంచి 40 మంది కార్మికులు పనిచేస్తుంటారు. ప్రమాదవశాత్తు గ్యాస్ లీకై బాయిలర్ పేలిపోతే మొత్తం కార్మికులు కాలి బూదిదయ్యే అవకాశాలు ఉన్నాయి. ఇలాటి సంఘటనలు గత కొన్ని సంవత్సరాలుగా ఎన్నోసార్లు, ఎన్నో పరిశ్రమల్లో జరిగాయి. తాజాగా హిందూపురం రూరల్ మండలం గోళాపురం పారిశ్రామిక వాడలోని కుబేర స్టీల్ పరిశ్రమలో ఐదు రోజుల క్రితం అగ్ని ప్రమాదం జరిగింది. ఈ ప్రమాదంలో 7 మంది గాయపడినట్లు తెలుస్తోంది. యాజమాన్యం 5 మంది గాయపడ్డరని, గాయపడిన వారిని కర్నాటక రాష్ట్రం గౌరిబిదనూరులోని మానస అసుపత్రికి తీసుకెళ్లి వైద్య సేవలను అందించామని చెబుతున్నారు. రెండు నెలల క్రితం ఇదే ప్రాంతంలోని ఏ-వన్ ఇస్‌ప్యాక్ట్ స్టీల్ పరిశ్రమలో సైతం ఇదే రకమైన ప్రమాదం చోటు చేసుకుని కార్మికులు గాయపడ్డారు. గాయపడిన వారిని యాజమాన్యం గౌరిబిదనూరుకు తీసుకెళ్లి వైద్య సేవలను అందించారు. ఈ ప్రమాదంలో ఒకరు మృతి చెందినట్లు సమాచారం. మృతి చెందిన బాధిత కుటుంబానికి నిబంధనలు మేరకు రూ.12.50లక్షలు ఇవ్వాల్సి ఉంటే రూ.7.50లక్షలు ఇచ్చి యాజమాన్యం చేతులు దులుపుకున్నట్లు తెలుస్తోంది. ఇదే విషయాన్ని తూముకుంట పారిశ్రామికవాడ కార్మిక సంఘం నాయకులు రవికుమార్ కార్మికశాఖ అధికారుల దృష్టికి తీసుకెళ్లాగా, బాధిత కుటుంబానికి నిబంధనల మేరకు ఇవ్వాల్సిన పూర్తి సాయాన్ని యాజమాన్యం అందించింది.

కాలుష్యాన్ని విరజిమ్ముతున్న ఉక్కు పరిశ్రమ

మామూళ్లమత్తులో కార్మిక, పరిశ్రమల భద్రత, కాలుష్య శాఖలు

కార్మికుల సంక్షేమాన్ని పట్టించుకోవాల్సిన కార్మిక, పరిశ్రమల భద్రత, కాలుష్య శాఖల అధికారులు పరిశ్రమల యాజామాన్యలు ఇచ్చే ముడుపుల మైకంలో ఉన్నారనే విమర్శలు సర్వత్రా వ్యక్తం అవుతున్నాయి. వలస కార్మిక చట్టం ప్రకారం వలస కార్మికుల వివరాలను ఎప్పటికప్పుడు నమోదు చేయాల్సి ఉంది. పురం పారిశ్రామిక వాడ ప్రాంతంలో ఇలాంటిది ఏదీ జరగడం లేదు. ఏ రాష్ట్రం నుంచి ఎంత మంది కార్మికులు వలస వచ్చి పని చేస్తున్నారు..? ఏ గుత్తేదారుడు కింద ఎంత మంది పని చేస్తున్నారు..? అన్న విషయాలు అధికారుల వద్ద మచ్చుకైనా కన్పించవు. నిబంధనల మేరకు వలస వచ్చిన ప్రతి కార్మికునికీ రూ.10 వేలు డిపాజిట్ చేయాల్సి ఉంది. ఈఎస్ఐ, పిఎఫ్ లాంటి సౌకర్యాలు కల్పించాలి. ఇలాంటివి ఏవీ పరిశ్రమల్లో కన్పించవు. పరిశ్రమల్లో అధికారులు నామమాత్రంగా అయినా తనిఖీలు చేసిన దాఖలాలు ఉండవు. ఉక్కు, రసాయన పరిశ్రమలు వెదజల్లే కాలుష్యంతో కార్మికుల నిండు జీవితాలు బలవుతున్నప్పటికీ కాలుష్యశాఖ పట్టించుకోదు. కాలుష్యంపై ఎప్పటికప్పుడు తనిఖీలు చేయాల్సిన కాలుష్య నియంత్రణ అధికారులు ఎప్పుడో ఓసారి చుట్టపుచూపుగా వచ్చివెళ్తుంటారు. ఈ తనిఖీల సమయంలో కూడా అధికారులు ముడుపులు తీసుకుని వెళ్లిపోతుంటారనే విమర్శలు ఉన్నాయి.

వేగవంతంగా పాలసేకరణ

- జగనన్న పాలవెల్లువ కార్యక్రమం ప్రారంభం
- జాయింట్ కలెక్టర్ కేతన్ గార్గ్

బుక్కరాయసముద్రం మండంలో పాలసేకరణను ప్రారంభిస్తున్న జాయింట్ కలెక్టర్ కేతన్‌గార్గ్

ప్రజాశక్తి-అనంతపురం కలెక్టరేట్

జగనన్న పాల వెల్లువ కార్యక్రమం ద్వారా పాలసేకరణను వేగవంతం చేయనున్నట్లు జాయింట్ కలెక్టర్ కేతన్‌గార్గ్ తెలిపారు. మంగళవారం నాడు జిల్లాలో జగనన్న పాలవెల్లువ కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతపురం, ఆత్మకూరు, బుక్కరాయసముద్రం, రాప్తాడు, నార్పల మండలాల్లోని 98 గ్రామాల్లోని 98 ఎఎంసియులు, 2 బిఎంసియులలో పాలసేకరణ ప్రారంభం అయ్యింది. బుక్కరాయ సముద్రం మండలంలోని కొర్రపాడు, రాప్తాడు మండలంలోని హంపాపురం గ్రామంలో జగనన్న పాలవెల్లువ కింద పాలసేకరణను తెల్లవారుజామున జాయింట్ కలెక్టర్ కేతన్ గార్గ్ పరిశీలించారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ జగనన్న పాలవెల్లువ కింద పాలసేకరణను వేగవంతంగా చేపట్టాలన్నారు. పాల ఉత్పత్తిదారులకు ప్రామాణికమైన ధరలు అందించేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. పాలవెల్లువకు 5 మండలాల పరిధిలో దాదాపు 335 మంది రైతుల నుంచి 1,879 లీటర్ల పాలను సేకరించినట్లు చెప్పారు. రాప్తాడు మండలంలో ప్రత్యేకాధికారి, జిల్లా పరిషత్ సీఈవో వైఖోమ్ నిదియా దేవి ఆధ్వర్యంలో, ఆత్మకూరు మండలంలో ప్రత్యేకాధికారి, డీఆర్డీఏ పీడీ నరసింహారెడ్డి, బుక్కరాయసముద్రం మండలంలో ప్రత్యేకాధికారి, పశుసంవర్ధక శాఖ జెడి సుబ్రమణ్యం, నార్పల మండలంలో ప్రత్యేకాధికారి, డిసిఒ ప్రభాకర్ రెడ్డి అనంతపురం మండలంలో ప్రత్యేకాధికారి, డీఎల్డీవో ఓబులమ్మ పాలసేకరణను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఆయా ప్రాంతాల అధికారులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

ఎసిబి అధికారులకు పట్టుబడ్డ పామిడి ఆర్ఐ క్రాంతికుమార్

ఎసిబి వలలో ఆర్ఐ

రైతు నుంచి లంచం తీసుకుంటూ పట్టుబడ్డ అధికారి

ప్రజాశక్తి-పామిడి

ఓ రైతు నుంచి లంచం తీసుకుంటూ రెవెన్యూ ఇన్స్‌పెక్టర్ ఎసిబి అధికారులకు పట్టుబడ్డారు. పామిడి తహశీల్దార్ కార్యాలయంలో ఈ ఘటన మంగళవారం ఉదయం చోటు చేసుకుంది. ఇందుకు సంబంధించిన వివరాలు ఇలా ఉన్నాయి... పామిడి మండలం అనుంపల్లి గ్రామానికి చెందిన రైతు శేషాద్రి తన పొలం మ్యూటేషన్‌కు సంబంధించి ఆర్ఐ క్రాంతికుమార్‌ను సంప్రదించారు. దీనికి ఆర్ఐ రూ.10వేలు లంచంగా డిమాండ్ చేశారు. ఈ డబ్బులు ఇచ్చుకోలేని రైతు ఎసిబి అధికారులను ఆశ్రయించారు. దీంతో ఎసిబి అధికారులు ఆర్ఐను పట్టుకునేందుకు రైతుకు రూ.6000 నగదు ఇచ్చి పంపారు. రైతు తహశీల్దార్ కార్యాలయంలో ఆర్ఐకు రూ.6వేలు ఇస్తుండగా దాడి చేసి పట్టుకున్నారు. నగదును స్వాధీనం చేసుకుని ఆర్ఐను అదుపులోకి తీసుకున్నారు. రైతు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎసిబి అధికారులు తెలిపారు.

'ఉపాధి' పనులు కల్పించాలి

వ్య.కా.సం ఆధ్వర్యంలో ఆందోళనలు

ప్రజాశక్తి-శింగనమల

గ్రామాల్లో విరివిగా ఉపాధి పనులు కల్పించాలని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా సహాయ కార్యదర్శి భాస్కర్ డిమాండ్ చేశారు. ఈమేరకు మంగళవారం ఎపి వ్య.కా.సం ఆధ్వర్యంలో మండల వ్యాప్తంగా ఉన్న సచివాలయాల్లో వినతిపత్రాలు సమర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాల్లో వలసలను నివారించేందుకు ఉపాధి హామీ చట్టాన్ని సమర్థవంతంగా అమలు చేయాలన్నారు. ఇందులో భాగంగా ఏడాదిలో 200 రోజులు పని దినాలు కల్పించి రోజుకు రూ.600 కూలి ఇవ్వాలన్నారు. ఉపాధి పనులు కల్పించకపోవడంతో ఇతర ప్రాంతాలకు కూలి పనులకు వెళ్లి ప్రమాదాలకు గురువుతున్నారన్నారు. ఐదేళ్ల క్రితం శింగనమల మండలంలో కొన్ని గ్రామాలు గుంటూరు జిల్లాకు వలస వెళ్లి పనులు చేసుకుంటున్నారన్నారు. అంతేగాకుండా ఉరవకొండ మండలంలో కూలి పనులకు వెళ్లి వాహనం బోల్తా పడి దాదాపు 40 మంది కూలీలు గాయాలపాలయ్యారన్నారు. వారందరికీ ఒక్కొక్కరికి రూ.5లక్షలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. దీంతోపాటు గ్రామాల్లో మౌలిక వసతులు కల్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం సంఘం మండల కార్యదర్శి సుంకన్న, అధ్యక్షులు రామాంజనేయులు, నాయకులు కుళ్లాయప్ప, రామకృష్ణ, రామాంజనేయులు, కొండారెడ్డి, శ్రీనివాసులు, పెద్దన్న, రమేష్, నవీన్, తదితరులు పాల్గొన్నారు.

శింగనమల మండలంలో సచివాలయ అధికారికి వినతిపత్రం సమర్పిస్తున్న వ్య.కా.సం నాయకులు

పుట్లూరు : మండలంలో విరివిగా ఉపాధి హామీ పనులు కల్పించాలని ఎపి వ్య.కా.సం ఆధ్వర్యంలో మంగళవారం మండల కేంద్రంలోని ఎంపిడిఒ కార్యాలయంలో ఎఒ శ్రీధర్‌మూర్తికి వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా వ్య.కా.సం జిల్లా అధ్యక్షులు ఎస్.సూరి మాట్లాడుతూ జిల్లాలో నెలకొన్న కరువు పరిస్థితుల దృష్ట్యా ఉపాధి హామీ చట్టాన్ని సమర్థవంతంగా అమలు చేయాలన్నారు. ఇందులో భాగంగా గ్రామాల్లో గ్రామసభలు నిర్వహించి అవసరమైన పనులు కల్పించి వలసల నివారణకు చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం మండల అధ్యక్షులు టి.పెద్దయ్య, ఎపి రైతుసంఘం నాయకులు జి.వెంకటచౌదరి, భాస్కర్‌రెడ్డి, నాగభూషణ, రంగడు, లక్ష్మయ్య, సుబ్బరాయుడు, తదితరులు పాల్గొన్నారు.

వార్డెన్ నాగలక్ష్మిపై చర్యలు తీసుకోవాలని వినతి

ప్రజాశక్తి-అనంతపురం కలెక్టరేట్

విద్యార్థులకు మెను ప్రకారం భోజనం అందించకుండా, మౌలిక వసతులు కల్పించకుండా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న అనంతపురం అరవింద్ నగర్‌లోని ఎస్సీ గర్ల్స్ హాస్టల్ వార్డెన్ నాగలక్ష్మిపై చర్యలు తీసుకోవాలని ఎస్ఎఫ్ఐ జిల్లా ప్రధాన కార్యదర్శి ఓతూరు పరమేష్ డిమాండ్ చేశారు. మంగళవారం ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో సోషల్ వెల్ఫేర్ డిప్యూటీ డైరెక్టర్ మధుసూధన్‌రావును కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎస్ఎఫ్ఐ గర్ల్స్ కమిటీ ఆధ్వర్యంలో హాస్టల్‌ను పరిశీలించగా విద్యార్థినులు పలు సమస్యలను తమ దృష్టికి తీసుకొచ్చారన్నారు. నగరం నడిబొడ్డును ఉన్న ఎస్సీ హాస్టల్‌లో సమస్యలతో విద్యార్థులు సతమతమవుతుండటం బాధాకరమన్నారు. మెనూ ప్రకారం విద్యార్థులకు ఇవ్వాల్సిన పౌష్టిక ఆహారం ఇవ్వడం లేదన్నారు. వసతి గృహంలో కనీసం తాగడానికి మంచి నీరు కూడా లేవన్నారు. అసలే ఎండాకాలంలో వేడిమి పెరిగిన నేపథ్యంలో విద్యార్థులు సురక్షిత నీరు మట్టికుండలైన ఏర్పాటు చేయలేదన్నారు. మరుగుదొడ్లు కూడా సరిగ్గా లేవన్నారు. దాదాపు జిల్లావ్యాప్తంగా హాస్టళ్లలో సమస్యలు ఉన్నాయని తెలిపారు. విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని పౌష్టికాహారం అందించడంతోపాటు మౌలిక వసతులు ఏర్పాటు కల్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ గర్ల్స్ రాష్ట్ర కో కన్వీనర్ రజిత, ఎస్ఎఫ్ఐ నగర అధ్యక్ష కార్యదర్శులు శివ, భీమేష్, గర్ల్స్ నగర కన్వీనర్ రాధా తదితరులు పాల్గొన్నారు.

సోషల్ వెల్ఫేర్ డీడీకి వినతిపత్రం సమర్పిస్తున్న ఎస్ఎఫ్ఐ నాయకులు

ప్రశాంతంగా ఎపి టెట్ పరీక్ష

322 మంది గైర్హాజరు

అనంతపురం సిటీ : జిల్లావ్యాప్తంగా మంగళవారం జరిగిన ఆంధ్రప్రదేశ్ టీచర్ ఎలిజిబులిటీ టెస్ట్ (ఏపీ టెట్)2024కు 322 మంది గైర్హాజరైనట్లు జిల్లా విద్యాశాఖ అధికారిణి వరలక్ష్మి తెలిపారు. ఉదయం, మధ్యాహ్నం జరిగిన రెండు సెషన్లకు కలిపి 2724 మంది హాజరుకావాల్సి ఉండగా 322 మంది గైర్హాజరయ్యారు. ఉదయం సెషన్‌కు 1359 మంది పరీక్షకు హాజరు కావాల్సి ఉంటే 168, మధ్యాహ్నం సెషన్‌కు 1365 మంది హాజరు కావాల్సి ఉండగా 154 మంది గైర్హాజరైనట్లు తెలిపారు.

ప్రశాంత ఎన్నికలకు సహకరించాలి : డీఎస్పీ గంగయ్య

పెద్దవడుగూరు : రాబోయే సార్వత్రిక ఎన్నికలు గ్రామాల్లో ప్రశాంతంగా జరిగేందుకు ప్రతిఒక్కరూ సహకరించాలని తాడిపత్రి డీఎస్పీ గంగయ్య సూచించారు. మండలంలోని సమస్యాత్మక గ్రామం చిన్నవడుగూరులో మంగళవారం పర్యటించి ప్రజలతో ముచ్చటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికల సమయంలో ఎవరూ ఎలాంటి పంతాలు, పట్టింపులకు వెళ్లక మీకు నచ్చిన వారికే ఓటువేసుకుని ప్రజాస్వామ్యాన్ని కాపాడాలని కోరారు. ఎవరూ గొడవలకు వెళ్లవద్దని ప్రశాంత జీవనం కొనసాగించి ఎన్నికలను సజావుగా జరిగేలా చూడాలన్నారు. ఇప్పటికే అన్ని సమస్యాత్మక గ్రామాల్లో గట్టి నిఘా ఉంచామని అసాంఘిక శక్తులపై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవడంతోపాటు వారిపై ఉక్కుపాదం మోపుతామని తెలిపారు. అనంతరం ఆయన చిన్నవడుగూరు, దిమ్మగుడి, చిత్రచేడు గ్రామాల్లో పోలింగ్ కేంద్రాలను పరిశీలించి అక్కడి పరిస్థితులపై క్షున్నంగా తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో శిక్షణ డీఎస్పీ హేమంత్‌కుమార్, సీఐ రోషన్, ఎస్ఐ శ్రీనివాసులు, తదితరులు పాల్గొన్నారు.

అధికారుల తీరుపై పాలకమండలి సభ్యుల ఆగ్రహం

ప్రజాశక్తి-రాయదుర్గం

పట్టణంలో ప్రజలకు మౌలిక సౌకర్యాల కల్పన విషయంలో అధికారుల తీరుపై పలువురు పాలకమండలి సభ్యులు ఆగ్రహం వ్యక్తం చేశారు. పురపాలక సంఘం అధ్యక్షురాలు పొరాళు శిల్ప అధ్యక్షతన మంగళవారం కౌన్సిల్ సాధారణ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సభ్యులు గోవిందరాజులు, బండి అజయ్, పద్మజ, శ్రీలక్ష్మి, ప్రశాంతి, పెద్ద వన్నూరప్ప తదితరులు మాట్లాడుతూ ప్రతినెలా కౌన్సిల్ సమావేశం జరిగి తీర్మానాలు చేసినప్పటికీ ఆచరణలో అమలు కావడం లేదన్నారు. సాధారణ నిధుల నుంచి బిల్లుల చెల్లింపునకు తీర్మానాలు చేసినప్పటికీ సాధారణ నిధులు ఎన్ని ఉన్నాయి? ఎంత ఖర్చు పెట్టారు? మిగులు ఎంత? అనే వివరాలు అధికారులు సభ్యులకు తెలపడం లేదన్నారు. పట్టణంలో అనేకచోట్ల వీధి దీపాలు వెలగడం లేదని, కొత్త బల్బుల కొనుగోలుకు తీర్మానం చేసి ఆరు నెలలు గడిచిన దీపాలు తెప్పించి ఎందుకు ఏర్పాటు చేయలేదని సభ్యులు నిలదీశారు. పట్టణ శివారు ప్రాంతాలు ముత్రాసు కాలనీ, గ్యాస్ గోడౌన్ తదితర ప్రాంతాల్లో వీధి దీపాలు లేక కాలనీవాసులు రాత్రిళ్ల పాములు, తేళ్లు ఇతర విష పురుగులు, కీటకాల బారిన పడుతున్నట్లు సభ్యురాలు శ్రీలక్ష్మి తెలిపారు. వట్లకుంట వద్ద తాగునీటి పైప్‌లైన్ కనెక్షన్ పని ఏళ్లు గడిచిన ఎందుకు పూర్తి చేయలేదని గోవిందరాజులు ప్రశ్నించారు. పట్టణంలో దోమల బెడద అధికంగా ఉన్నప్పటికీ వాకింగ్ మిషన్ ఉన్నప్పటికీ దానిని వాడక మూలన పెట్టేశారని సభ్యురాలు పద్మజ ఆరోపించారు. కౌన్సిల్ సమావేశానికి వివిధ ప్రభుత్వ శాఖల అధికారులు హాజరు కావాల్సి ఉండగా ఎందుకు వారు సమావేశాలకు రావడంలేదని సభ్యులు ప్రశ్నించారు. అజెండాలోని ఒక అంశం మినహా ఇతర అన్ని అంశాలకు కౌన్సిల్ ఏకగ్రీవంగా ఆమోదం తెలిపింది. ఈ సమావేశంలో మున్సిపల్ కమిషనర్ షేక్ మాలిక్, మున్సిపల్ వైస్‌ఛైర్మన్ శ్రీనివాస్‌యాదవ్, పాలకమండలి సభ్యులు, మున్సిపల్ అధికారులు పాల్గొన్నారు.

ద్రోహం చేస్తున్న పార్టీల కపటప్రేమను నమ్మొద్దు

మాజీమంత్రి సాకే శైలజానాథ్

అనంతపురం కలెక్టరేట్ : రాష్ట్రానికి తీవ్ర ద్రోహం చేస్తున్న రాజకీయ పార్టీల కపట ప్రేమను ప్రజలు నమొద్దని పిసిసి మాజీ అధ్యక్షులు, మాజీ మంత్రి సాకే శైలజనాథ్ పిలుపునిచ్చారు. మంగళవారం జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఎన్నికల శంఖారావానికి అనుహ్య స్పందన వచ్చిందన్నారు. ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేసిన ప్రతి ఒక్కరికీ కృతజ్ఞతలు తెలిపారు. రాష్ట్రానికి అనేక ప్రాజెక్టులు తీసుకొచ్చిన ఘనత ఒక్క కాంగ్రెస్ పార్టీదే అన్నారు. కానీ బీజేపీతో అనుబంధంగా ఉన్న ఈ పార్టీలన్నీ రాష్ట్ర ప్రయోజనాలను తాకట్టు పెట్టే విధంగా వ్యవహరిస్తున్నాయన్నారు. రాష్ట్రానికి ఇప్పటి వరకూ జరిగిన మంచి ఏదైనా ఉందంటే అది కాంగ్రెస్ పార్టీ హయాంలోనే జరిగిందన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే ప్రతి పేద కుటుంబానికి నెలకు రూ.5వేలు చొప్పున ఆర్థికసాయం అందజేస్తామన్నారు. ఇప్పుడు కూడా ప్రజలు ఆలోచనతో కాంగ్రెస్ పార్టీని ఆదరించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో డిసిసి అధ్యక్షులు బండ్లపల్లి ప్రతాప్‌రెడ్డి, రాష్ట్ర నాయకులు దాదాగాంధీ, ప్రధాన కార్యదర్శి వాసు, మహిళా అధ్యక్షురాలు నాగమణి, తదితరులు పాల్గొన్నారు.

మానవ వనరులను సద్వినియోగం చేసుకోవాలి

నెహ్రూ యువకేంద్రం ప్రోగ్రాం ఇన్‌ఛార్జి శ్రీనివాసులు

ప్రజాశక్తి-అనంతపురం

యువత మానవ వనరులను సద్వినియోగం చేసుకుని ఉన్నత రంగాల్లో స్థిరపడాలని నెహ్రూ యువ కేంద్రం ప్రోగ్రాం ఇన్‌ఛార్జి జి.శ్రీనివాసులు పిలుపునిచ్చారు. రూడ్‌సెట్ అనంతపురం, ప్రగతి పథం యూత్ అసోసియేషన్, ఎస్ఆర్ ఎడ్యుకేషనల్ సొసైటీ, నెహ్రూ యువ కేంద్రం అనంతపురం ఆధ్వర్యంలో యువతకు మానవ వనరుల అభివృద్ధిపై మంగళవారం శిక్షణ ఇచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ మానవ వనరులపై అవగాహన పెంచుకోవాలన్నారు. ప్రతినిత్యం విద్యార్థులుగా ఉంటూ రోజు ఏదో ఒకటి నేర్చుకుంటూ ఉండాలి సూచించారు. అనంతరం శిక్షణ తీసుకున్న యువతకు ప్రశంసాపత్రాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో జాతీయ యువ అవార్డు గ్రహీత బిసాటి భరత్, రూడ్‌సెట్ డైరెక్టర్ విజయలక్ష్మి, రాష్ట్రపతి అవార్డు గ్రహీత బిసాటి జీవన్‌కుమార్, ఓ.ప్రణతి, రూడ్‌సెట్ శిక్షకులు ఉషారాణి, రాష్ట్రపతి అవార్డు గ్రహీత కె.జయమారుతి, ప్రగతి పథం యూత్ అసోసియేషన్ కార్యదర్శి వై.పవన్, తేజస్విని, గణేష్, మహేంద్ర, యువకులు పాల్గొన్నారు.

మహారాజశ్రీ అనంతపురం ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి గారి కోర్టు, అనంతపురం
O.S.NO:1397/2019

Between:
State Bank of India Sai nagar Main Branch Ananthapuramu ...**Plaintiff**

V/S

1.K.Soma Sekhar
2.S.Sreenivasulu ...**Defendents**

ప్రతివాదులకు యిచ్చిన కోర్టు నోటీసు

1.Katikala Soma Sekhar S/o K.Krishna, Aged 39 Years, D.No:3-32, Budidapadu, Guduru Mandal, Kurnool District Working as Police Constable, 14 th Battalion APSP, PTC, Ananthapuramu.
2.Sake Sreenivasulu S/o K.Kristappa, Aged 40 Years, D.No:3/576, Boya Street Mudigubba, Ananthapur District, Working as Police Constable, 14 th Battalion APSP, PTC, Ananthapuramu.

అయ్యా, వాది అయిన బ్యాంకు వారు మీ వద్ద నుండి తనకు రావలసిన బాకీ మొత్తం రాబట్టుటకు పై తెలిపిన ఘనమైన కోర్టు నందు దావా వేసియున్నారు. మీ హాజరు కొరకు వాయిదా 13/03/2024 న ఉదయం 10:30 గంటలకు ఉన్నది. కావున మీరు ఖుద్దున గానీ, వకీలు ద్వారా గానీ హాజరై మీ ఆక్షేపణలు తెలుపుకొనవచ్చును. అట్లు హాజరు కాని యెడల మీ పరోక్షమున తీర్మానము జరుగునని తెలపడమైనది.

(కోర్టు వారి ఉత్తర్వుల మేరకు)

ఎమ్.వరదరాజు,M.A.,B.L., వాదిపరం వకీలు,
అనంతపురం సెల్:9440253189

In The Court of The Hon'ble IIIrd Addl.District Judge, Ananthapuramu
E.P.No:682/2017 in O.S.No:64/2017

Between:
S.Lakshmi Devi ...**Petitioner/D.Hr**
And
K.Sambaiah and another ...**Respondants/J.Drs**

Notice to J.Dr No:2

J.Dr No:2
V.Veeraiah Achari S/o V.Krishnamurthy, R/at D.No:8/86, Shop No:2, Near Head Post Office, Ananthapuramu.

పై నెంబరు కేసులో 2వ J.Dr అయిన మీ హాజరు నిమిత్తం 15/03/2024 వ తేది ఉదయం 10:30 గం॥లకు వాయిదా వేసినారు. ఆ రోజు మీరు స్వతహాగా గానీ వకీలు ద్వారా గానీ పై కోర్టులో హాజరై ఏమైన ఆక్షేపణలు తెలుపుకొనవలెను. లేని యెడల పై కేసు మీ పరోక్షమున తీర్మానించబడును.

(కోర్టు వారి ఉత్తర్వుల మేరకు)

R.RAMA KUMAR, K.NAGARAJU,
ADVOCATES,ANANTHAPURAMU.

In The Court of The Prl. District Judge, Ananthapuramu
G.W.O.P. No: 10/2024
(In the Matter of oppointment of Guardian to The Person and Property of Minor, Kuruva Prasad aged about 16 Years and Permission to Sell The Petition Schedule Properties-Regarding)

Between:
Kuruva Renukamma W/o Late Kuruva Mallikarjuna, R/at D.No:17/417, Thilak Nagar, Guntakal Town, Ananthapuramu Dist. ...**petitioner**
And
Nil ...**Respondants**

ప్రకటన

ఇందుమూలముగా యావన్మందికి తెలియజేయడము ఏమనగా పై కేసులో మైనరు అయిన కురువ ప్రసాద్ కు సంబంధించిన ఆస్తిని అమ్ముటకు పై కోర్టులో అర్జీదారురాలు అర్జీ దాఖలు చేసియున్నారు. సదరి కేసు 21/03/2024 వ తేది ఉదయం 10:30 గం॥లకు వాయిదా వేసినారు. ఆ రోజు ఎవరికైన ఎటువంటి ఆక్షేపణలున్నచో స్వతహాగా గానీ లేక వకీలు ద్వారా గానీ పై కోర్టులో హాజరై తెలుపుకోవలెను. లేని యెడల పై కేసు అర్జీదారురాలు పరంగా తీర్మానింతురని తెల్పడమైనది.

SCHEDULE

1.Property situated in R.D of Anantapuramu and S.R.D of Guntakal within the village limits of Thimmanacherla of Guntakal Mandal.
BABU-NATURE Sy.No.
Govt-Dry 161-8 open site situated in Old Fire Office residential area of Guntakal, new ward 13, present ward 17 near door No.417 within the following boundaries:
East-Site of Mahadeva and Rastha
West-AvvaSathyanarayanaSetty
North-Rastha, Eswar Temple
South-House of Viswantah, with the measurements: East-West: 40 feet, North-South: 20 feet total 88.88 only.

2.Property situated in R.D of Anantapuramu and S.R.D of Guntakal within the village limits of Guntakal.
BABU-NATURE Sy.No. Extent
Govt-Dry 387 6.18 paiki Ac.2-00 open site situated to southern side of Municipal Electrical Power House of Guntakal municipality, present ward 7 near door No.27, plot No.105, within the following boundaries:
East-Road
West -Vendor B.Hanumanthu site
North-Vendor B.Hanumanthu site
South -Vendor B.Hanumanthu site,
with the measurements: East-West: 45 feet or 13.72S mts, North-South: 20 feet or 6.01 mts, total 100 Sq. yards or 84 Sq. mts.

3.Property situated in R.D of Anantapuramu and S.R.D of Guntakal within the village limits of Guntakal.
BANU-NATURE Sy.No.
Govt-Dry 387paikiopen site situated to southern side of Municipal Electrical Power House residential area of Guntakal municipality, present ward 7 near door No.27, plot No.82, within the following boundaries:
East -20 feet Road West - Plot No.71
North -Plot No.81 South - Plot No.83, with the measurements:
East-West: 45 feet or 12.80 mts,
North-South: 20 feet or 6.09 mts, total 100 Sq.yards.

(కోర్టు ఉత్తర్వుల మేరకు)

కె.శ్రీనివాసరెడ్డి, అడ్వకేట్
అనంతపురం. సెల్: 9848226646,
వై.అశ్వర్థనారాయణరెడ్డి, అడ్వకేట్
గుంతకల్లు. సెల్: 9490683394.

రాయదుర్గంలో విజయం సాధిస్తాం

టిడిపి అభ్యర్థి కాలవ శ్రీనివాసులు ధీమా

ప్రజాశక్తి-రాయదుర్గం

త్వరలో జరగనున్న అసెంబ్లీ ఎన్నికల్లో కేవలం రాయదుర్గంలోనే 15వేలపైచిలుకు మెజారిటీతో ఓట్లు సాధిస్తానని టిడిపి అభ్యర్థి కాలువ శ్రీనివాసులు ధీమా వ్యక్తం చేశారు. మంగళవారం పట్టణంలోని 13వ వార్డు నారా చంద్రబాబు నాయుడు కాలనీలో విస్తృతంగా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఇందులో భాగంగా ఇంటింటికీ వెళ్లి టిడిపి అధికారంలోకి వస్తే అమలు చేయనున్న సూపర్ సిక్స్ పథకాల గురించి వివరించారు. ఈ సందర్భంగా ఇందులో భాగంగా తనభర్త మరణించినందుకు టిడిపి హయాంలో పింఛన్ వస్తే, వైసిపి ప్రభుత్వం వచ్చాక తొలగించారని ఓ మహిళ కాలవ ఎదుట ఆవేదన వ్యక్తం చేసింది. అనంతరం ఆయన మాట్లాడుతూ టిడిపితోనే బడుగు, బలహీన వర్గాలకు న్యాయం అన్నారు. అంతేగాకుండా నియోజకవర్గంలో తాను ఏగ్రామంలో పర్యటించినా ప్రజల నుంచి అపూర్వ స్పందన లభిస్తోందన్నారు. ముఖ్యంగా పట్టణంలో జనాదరణ అమోఘమన్నారు. వీరి విశ్వాసం చూస్తుంటే ఇక్కడే 15వేలకు పైగా మెజారిటీ ఇచ్చి గెలిపిస్తారన్న నమ్మకం కలుగుతోందన్నారు. రాష్ట్రంలో చంద్రబాబు, రాయదుర్గంలో కాలవ శ్రీనివాసులు గెలవాలనే ధృఢమైన సంకల్పం అన్నివర్గాల ప్రజల నుండి వ్యక్తమవుతోందన్నారు. రాయదుర్గం టిడిపి కంచుకోటను బద్దలు కొడతానని మెట్టు గోవిందరెడ్డి గొప్పలకు పోతున్నాడని, ఆయన ఆటలు ఇక్కడ సాగవన్నారు. ఎన్ని నాటకాలకు తెరలేపినా టిడిపి గెలుపును ఆపడం ఎవరితరం కాదన్నారు. జగన్‌రెడ్డి భారీగా పెంచిన కరెంటు ఛార్జీలను ఏ కుటుంబం కూడా జీర్ణించుకోలేక పోతోందన్నారు.

వృద్ధురాలికి కరపత్రం అందజేస్తున్న టిడిపి అభ్యర్థి కాలవ శ్రీనివాసులు

ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ రాయదుర్గం ఇన్‌ఛార్జి కరేగౌడ్ర మంజునాథగౌడ్, వార్డు ఇన్‌ఛార్జి నాగరాజునాయక్, పట్టణ అధ్యక్షుడు పసుపులేటి నాగరాజు, మాజీ కౌన్సిలర్లు హనుమంతు, పురుషోత్తం, వెంకటేశులు, మహబూబ్ బాషా, శివ, కృష్ణమూర్తి, ఇనాయత్, శ్రీరాములు, జీలాన్, ఎస్సి సెల్ మల్లి, ప్రహ్లాద, కుమార్, రాజశేఖర్, తదితరులు పాల్గొన్నారు.

నేరాలు ఘోరాలు

మామిడి పండ్లు చోరీ

రాలిన మామిడి కాయలు

పెద్దవడుగూరు : మండలంలోని చిత్రచేడుకు చెందిన రైతు మునీంద్ర పొలంలో మామిడి పంటను రాత్రివేళల్లో గుర్తు తెలియని దుండగులు చోరీ చేశారు. బాధిత రైతు తెలిపిన వివరాల మేరకు.. తనకున్న రెండెకరాల పొలంలో మామిడి పంటను సాగు చేసి పదేళ్ళుగా కంటికిరెప్పలా కాపాడుకుంటున్నాడు. ఈనేపథ్యంలో సోమవారం రాత్రి కొందరు వ్యక్తులు వచ్చి సుమారు 20 చెట్లకు ఉన్న మామిడి కాయలను దొంగలించారు. ఉదయం వెళ్లి చూడగా అక్కడక్కడ కాయలు రాలిపోయినట్లు కనిపించడంతో అన్ని చెట్లను పరిశీలించి కాయలను ఎత్తుకెళ్లినట్లు గుర్తించారు. వెంటనే పోలీసులకు సమాచారం అందించగా శిక్షణ డిఎస్పీ హేమంత్‌కుమార్, ఎస్ఐ శ్రీనివాసులు పొలాన్ని పరిశీలించారు. సుమారు రూ.50వేల వరకూ నష్టం వచ్చిందని రైతు వాపోయాడు. బాధిత రైతు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేశారు.

రోడ్డు ప్రమాదంలో వ్యక్తికి గాయాలు

గుత్తి : పట్టణంలోని సత్రం మిట్ట వద్ద మంగళవారం జరిగిన రోడ్డు ప్రమాదంలో ఓ వ్యక్తి తీవ్రంగా గాయపడ్డాడు. గుంతకల్లు మండలం వైటీ.చెరువు గ్రామానికి చెందిన రామాంజనేయులు పని నిమిత్తం గుత్తిలోని సబ్ రిజిస్ట్రార్ కార్యాలయానికి వచ్చాడు. మధ్యాహ్నం భోజనం చేయడానికి కార్యాలయం నుంచి ద్విచక్ర వాహనంలో బస్టాండ్ వైపు వెళ్తుండగా వాహనం అదుపుతప్పి బోల్తా పడింది. ప్రమాదంలో తీవ్రంగా గాయపడ్డ అతన్ని స్థానికులు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.

తాగునీరు, విద్యుత్ సమస్యలు రానీయొద్దు

ప్రజాశక్తి-ఉరవకొండ

సమావేశంలో పాల్గొన్న అధికారులు, నాయకులు

రానున్న వేసవికాలంలో తాగునీరు, విద్యుత్ సమస్యలు లేకుండా చూడాలని విడపనకల్లు ఎంపిపి కరణం పుష్పావతి భీమిరెడ్డి, జడ్పిటిసి హనుమంతు సూచించారు. మంగళవారం మండల పరిషత్ కార్యాలయంలో ఎంపిపి అధ్యక్షతన మండల సాధారణ సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యా, ఉపాధి హామీ వంటి పలు శాఖలకు సంబంధించిన పనుల పై ఆరాతీశారు. ముఖ్యంగా వేసవికాలంలో మండలంలో తాగునీరు, విద్యుత్ సమస్యలు తలెత్తకుండా ప్రత్యామ్నాయ చర్యలు చేపట్టాలని ఆదేశించారు. అలాగే రోడ్డు ప్రమాదాలు ఎక్కువగా జరుగుతున్నాయని ప్రతి గ్రామంలో కూడా ఉపాధి హామీ పనులు వెంటనే ప్రారంభించి ఇతర గ్రామాలకు వలసలు పోకుండా అరికట్టాలని ఎన్ఆర్ఈజీఎస్ అధికారులకు సూచించారు. సచివాలయ సిబ్బంది సమయపాలన పాటించేందుకు చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఒ సి.వి.కొండయ్య, వైస్ ఎంపిపిలు మోదుపల్లి సునీతారాణి, రాకెట్ల పుష్పావతి, ఐఒఆర్‌డి సత్యబాబు, సొసైటీ ఛైర్మన్ శ్రీరాములు, అధికారులు, ప్రజాప్రతినిధులు, పంచాయతీ కార్యదర్శులు, తదితరులు పాల్గొన్నారు.

ఆరోగ్యశ్రీ హెల్త్‌కార్డులు పంపిణీ



హెల్త్ కార్డులు పంపిణీ చేస్తున్న అధికారులు, నాయకులు

ఉరవకొండ : మండల పరిధిలోని రాకెట్ల గ్రామంలో సచివాలయ ఏఎన్ఎం పద్మావతి ఆధ్వర్యంలో పెన్నఅహోబిలం ఆలయ కమిటీ మాజీ ఛైర్మన్ అశోక్‌కుమార్, వైసిపి నాయకులు నాగరాజు దాదాపు 911 మందికి మంగళవారం ఆరోగ్యశ్రీ హెల్త్ కార్డులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా అశోక్‌కుమార్ మాట్లాడుతూ సిఎం జగన్ పేదల ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకుని ఆరోగ్యశ్రీ పథకాన్ని మరింత పటిష్టం చేశారన్నారు. ఈ కార్యక్రమంలో వాలంటీర్లు, ఆశాకార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

రాయదుర్గం : పట్టణంలోని 2వ వార్డులో పలువురు లబ్ధిదారులకు మున్సిపల్ ఛైర్‌పర్సన్ పొరాళుశిల్ప మంగళవారం హెల్త్ కార్డులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఆరోగ్యశ్రీ పథకం కింద గుర్తించిన 3257 శస్త్ర చికిత్సలు, చికిత్సలకు స్పెషాలిటీ ఆసుపత్రుల ద్వారా ఉచిత వైద్యం అందించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో వార్డు వాలంటీర్లు, వార్డు కన్వీనర్, తదితరులు పాల్గొన్నారు.

నాణ్యమైన పాలు అందించడమే 'పాలవెల్లువ' లక్ష్యం

నార్పల : ప్రజలకు నాణ్యమైన పాలు అందించడమే పాలవెల్లువ లక్ష్యమని వెటర్నరీ డాక్టర్ గోవిందరాజు అన్నారు. మంగళవారం మండల కేంద్రంతోపాటు కేసేపల్లి, కురుగానిపల్లి, నడిమిదొడ్డి, బొందలవాడ, నార్పల, పప్పూరు, బండ్లపల్లి తదితర గ్రామాల్లో పాలవెల్లువ డెయిరీ కేంద్రాలను ప్రాంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి కేంద్రం నుంచి రోజుకు 160 లీటర్లు తక్కువ కాకుండా పాలు సేకరించాలన్నారు. అనంతరం ఎంపిడిఒ కార్యాలయంలో పంచాయతీ కార్యదర్శులతో ఏర్పాటు చేసిన సమావేశంలో ఎంపిడిఒ రాముడు మాట్లాడుతూ అందరూ కష్టపడి మండలంలో పాల దిగుబడి పెంచడానికి కృషి చేయాలన్నారు.

ఆల్బెండజోల్ మాత్రలు పంపిణీ

ప్రజాశక్తి-అనంతపురం

ఆల్బెండజోల్ మాత్రలు పంపిణీ చేస్తున్న దృశ్యం

ఎస్‌కెయు ఆఫ్ ఫార్మాస్యూటికల్ సన్సెస్ ఎన్ఎస్ఎస్ యూనిట్-1 ఏర్పాటు చేసిన ప్రత్యేక శిబిరంలో భాగంగా ప్రధాన ఆరోగ్య కేంద్రం సహకారంతో మంగళవారం స్థానిక ఆకుతోటపల్లిలో విద్యార్థులకు ఆల్బెండజోల్ మాత్రలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎస్‌కెయు ఆఫ్ ఫార్మాస్యూటికల్ సన్సెస్ ప్రిన్సిపాల్ పి.సోమశేఖర్, ప్రోగ్రాం ఆఫీసర్ పి.సత్యసౌమ్య మాట్లాడుతూ చిన్నారుల్లో నులిపురుగుల నివారణకు ఆల్బెండజోల్ మాత్రలను పంపిణీ చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో 70 మంది వాలంటీర్లు పాల్గొన్నారు.

న్యాయసాధన సభ విజయవంతంపై హర్షం

విలేకరులతో మాట్లాడుతున్న కాంగ్రెస్ నాయకులు

ఉరవకొండ : జిల్లాకేంద్రంలో నిర్వహించిన న్యాయ సాధన సభ విజయవంతంపై కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్‌ఛార్జి రామానాయుడు హర్షం వ్యక్తం చేశారు. మంగళవారం ఉరవకొండలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ సభలో ఏఐసీసీ అధ్యక్షులు మల్లికార్జున ఖర్గే, పీసీసీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిలారెడ్డి కలిసి తాము అధికారంలోకి వస్తే ప్రతి కుటుంబానికీ రూ.5వేల ఇచ్చే పథకాన్ని ప్రవేశపెట్టడంతో కార్యకర్తల్లో నూతనోత్సాహం నిండిందన్నారు. ఈ సభతో సిఎం జగన్, టిడిపి, జనసేన అధినేతలు చంద్రబాబు, పవన్ కల్యాణ్ గుండెల్లో గుబులు మొదలైందన్నారు. ఎన్ని శక్తులు అడ్డొచ్చినా కాంగ్రెస్ విజయాన్ని ఆపలేరన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఏపీ యువజన కాంగ్రెస్ రాష్ట్ర కార్యదర్శి పోసా రాము, రాష్ట్ర మైనార్టీ నాయకులు అబ్బాస్, జిల్లా కార్యదర్శి ఇంద్రావతి ఓబులేసు, కూడేరు మండల కన్వీనర్ నారాయణస్వామి, విడపనకల్లు మండల కన్వీనర్ రాముడు, కూడేరు మండల ప్రధాన కార్యదర్శి హరి, కుమారస్వామి, హనుమంతు, రమణ, తదితరులు పాల్గొన్నారు.

హెచ్ఐవి నియంత్రణపై అవగాహన

హెచ్ఐవిపై అవగాహన కల్పిస్తున్న కళాజాత బృందం సభ్యులు

గుత్తి : హెచ్ఐవి, ఎయిడ్స్ నియంత్రణపై హ్యాండ్స్ స్వచ్ఛంద సంస్థ (టిఐ ప్రాజెక్టు) ఆధ్వర్యంలో మంగళవారం గుత్తిలో అవగాహన కల్పించారు. జిల్లా ఎయిడ్స్ నివారణ నియంత్రణ విభాగం ఆధ్వర్యంలో జంగం శ్రీనివాసులు కళాజాత బృందం వీధి నాటకాల ద్వారా ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో హ్యాండ్స్ స్వచ్ఛంద సంస్థ (టిఐ ప్రాజెక్ట్) ఏఎన్ఎం కవిత, ఓఆర్‌డబ్ల్యులు డి.కృష్ణవేణి, జి.రాధాకుమారి, ఎస్.శంషాద్‌బేగం, ఎంఇఎ సందీప్, పిఇలు, కళాజాత బృందం సభ్యులు శివయ్య, నాగేంద్రబాబు, నిర్మల, లత, తదితరులు పాల్గొన్నారు.

ఆలయ నిర్మాణానికి విరాళం

విరాళం అందజేస్తున్న ఆలం నరసానాయుడు

నార్పల : మండల పరిధిలోని గొల్లపల్లి గ్రామంలో పెద్దమ్మ స్వామి ఆలయ నిర్మాణానికి టిడిపి రాష్ట్ర కార్యదర్శి ఆలం నరసానాయుడు మంగళవారం రూ.10వేలు ఆర్థికసాయం అందజేశారు. ఈ సందర్భంగా గ్రామస్తులు మాట్లాడుతూ ఆలయ నిర్మాణానికి సాయం చేయడం ఆలం నరసానాయుడు దైవభక్తి, మంచితనం, సేవాభావానికి నిదర్శనమన్నారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ ఉపాధ్యక్షుడు ధనుంజయ, గొల్లపల్లి ఎస్సీ కాలనీవాసులు, తదితరులు పాల్గొన్నారు.

జాతీయ సెపక్‌తక్రా పోటీలకు ఉరవకొండ క్రీడాకారులు

సెపక్‌తక్రా క్రీడాకారులను అభినందిస్తున్న అధ్యాపకులు

ఉరవకొండ : సెపత్‌తక్రా జాతీయస్థాయి పోటీలకు ఉరవకొండలోని మహేశ్వరి ఇంగ్లీష్ మీడియం పాఠశాల క్రీడాకారులు ఎన్నికైనట్లు పాఠశాల కరస్పాండెంట్ సునంద ఫిజికల్ డైరెక్టర్ ఎర్రిస్వామి తెలిపారు. ఈమేరకు క్రీడాపోటీల్లో ఎంపికైన విద్యార్థినులు మంగళవారం సన్మానించి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పాఠశాలకు చెందిన సి.తేజ, ఎన్.ఎలిజబెత్ సబ్ జూనియర్ విభాగంలో, ఎన్.మోసెస్, డి.వంశీ జూనియర్ విభాగంలో ఈనెల 24, 25వ తేదీల్లో నెల్లూరు జిల్లా ముక్తూరు మండల కేంద్రంలోని తహశీల్దార్ ప్రాంగణంలో నిర్వహించిన రాష్ట్రస్థాయి పోటీల్లో ప్రతిభ కనబరిచి జాతీయ స్థాయి పోటీలకు ఎంపికైనట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో పిఇటి మోహన్, తదితరులు పాల్గొన్నారు.

IN THE COURT OF THE PRINCIPAL SENIOR CIVIL JUDGE, GOOTY
I.P. No. 17 /2023

Between:
Station Sreenivasulu ...**Petitioner/Debtor**
And
1.Vadla Yellaiah Achari & others ...**Respondents**

NOTICE TO RESPONDENTS

1).Vadla Yellaiah Achari, S/o. V. Subbaiah Achari, Resident of D.No.13/256-136, Satyanarayana Peta, Guntakal Town & Mandal, Anantapur District.
2).Bestha Ramanjineyulu @ LIC Ramanjineyulu S/o B. Nagesh, Resident of Kasapuram Village & Post, Guntakal Mandal, Anantapur District.
3).Bestha Kistappa @ Sunnapu Kistappa S/o. Hanumanth, Resident of Kasapuram Village & Post, Guntakal Mandal, Anantapur District.
4).Kurava Sekhar @ Tenkayala Sekhar S/o. K.Anjineyulu, Hindu, Resident of Kasapuram Village & Post, Guntakal Mandal, Anantapur District.
5).Naga Rathnamma @ Tenkayala Naga Rathnamma W/o. Bramhananda Sa, Resident of D.No.1/21, Temple Street, Kasapuram Village & Post, Guntakal Mandal, Anantapur District,
6).Dasireddy Nalini W/o. D. Prabhakar Reddy, Resident of Kasapuram Village & Post, Guntakal Mandal, Anantapur District
7) Bestha Lakshmi Narayana @ Watchman Lakshmi Narayana S/o. B. Govindappa, Resident of Kasapuram Village, Guntakal Mandal, Anantapur District.
8).Bestha Sanjeeva, S/o. B.Pedda Tikkanna, Resident of Kasapuram Village, Guntakal Mandal, Anantapur District.
9).Kavali Ramya, D/o. K. Mangamma, Resident of Kasapuram Village, Guntakal Mandal, Anantapur District.
10).Mangali Sanjappa, S/o. M. Nagesh, Kasapuram Village, Guntakal Mandal, Anantapur District.
11).Golla Anjineyulu, S/o. Sunkanna, Resident of Kasapuram Village, Guntakal Mandal, Anantapur District
12).Pawan, S/o. Lakshmi Kanthamma, Resident of Kasapuram Village, Guntakal Mandal, Anantapur District.
13).Somusetty Raghu S/o. late. S. Hanumappa, Resident of Kasapuram Village, Guntakal Mandal, Anantapur District.

పై అర్జీదారుడు మీపై అర్జీని దాఖలు చేసి తనను అప్పులు చెల్లించ శక్తి లేని వాడుగా తీర్మానము చేయమని పై కోర్టు వారిని కోరినందున సదరు కోర్టు వారు పై అర్జీని 06/03/2024 వ తేదికి వాయిదా వేసినారు. కావున మీకు ఏమైనా ఆక్షేపణలున్న యెడల మీరు 06/03/2024 వ తేదిన ఉదయం 10:30 గంటలకు పై కోర్టు యెదుట హాజరై ఆక్షేపణలున్న యెడల తెలుపుకొనవలయును. లేనంతట పై అర్జీని మీ పరోక్షమునందు తీర్మానించబడునని ఇందు మూలముగా తెలియజేయడమైనది.

A. Krishnaiah,
T. Dhanunjaya, Gooty,
Advocates for the petitioner,

బాధిత కుటుంబానికి చెక్కు అందజేస్తున్న యువనేత వైకుంఠం మధుకర్‌చౌదరి

బాధిత కుటుంబానికి చేయూత

ప్రజాశక్తి-అనంతపురం కలెక్టరేట్

నగరంలోని 28వ డివిజన్ అశోక్‌నగర్‌లో నాలుగు నెలల క్రితం చంద్రబాబు అరెస్టును జీర్ణించుకోలేక గుండెపోటుతో మృతిచెందిన దేరంగుల వెంకటమ్మ కుటుంబ సభ్యులకు మాజీ ఎమ్మెల్యే ప్రభాకర్‌చౌదరి తనయుడు వైకుంఠం మధుకర్‌చౌదరి మంగళవారం రూ.3లక్షలు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ త్వరలో నారా భువనేశ్వరి హాజరై కుటుంబ సభ్యులను పరామర్శిస్తారన్నారు. పార్టీ పరంగానే కాకుండా తమ కుటుంబం కూడా అన్నివిధాలా వెంకటమ్మ కుటుంబ సభ్యులను ఆదుకుంటామని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో టిడిపి నగర అధ్యక్షులు మారుతీకుమార్ గౌడ్, డివిజన్ ఇన్‌ఛార్జి రామాంజనేయులు, నారాయణస్వామి యాదవ్, పరమేష్, ఎస్టీ సెల్ నగర అధ్యక్షులు మనోహర్, రాప్తాడు రంగా, బొమ్మినేని శివ, గుండప్ప, వెంకటేశులు, సాయికృష్ణ, మల్లికార్జున, సాయి శంభోకర్ తదితరులు పాల్గొన్నారు.

శివాలయంలో ప్రత్యేక పూజలు

పెద్దవడుగూరు : మండల కేంద్రంలోని పేట ఉమామహేశ్వర శివాలయంలో శివమాలాధారులు మంగళవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. సోమవారం గ్రోమోత్సవం అనంతరం మంగళవారం పలు గ్రామాల నుంచి వచ్చిన భక్తులకు అన్నదానం చేపట్టారు. ఈ కార్యక్రమంలో గురుస్వాములు జెడ్.నాగిరెడ్డి, రామ్మోహన్‌గౌడ్, రాజు, విష్ణువర్ధన్‌రెడ్డి, రంగస్వామి, రవీంద్రనాథ్‌రెడ్డి, శివ, రాఘవ, ఎంపలాకు రమేష్, సంతోష్‌రెడ్డి, పవన్, ఓబిరెడ్డి, బంగారు రమేష్, డాక్టర్ సాయి, ఈశ్వర్‌రెడ్డి, అనిల్ తదితరులు పాల్గొన్నారు.

పరిసరాలను శుభ్రం చేసుకోవాలి

అనంతపురం : మన పరిసరాలను మనమే శుభ్రం చేసుకోవాలని పలువురు వక్తలు సూచించారు. 'స్వచ్ఛతాహి సేవ' అవగాహన కార్యక్రమంలో భాగంగా ఎస్ఎస్‌బిఎన్ డిగ్రీ కళాశాల ఎన్ఎస్ఎస్ యూనిట్.1 విభాగాధిపతి నగరూరు రసూల్, రమాదేవి ఆధ్వర్యంలో మంగళవారం నగరంలోని రైల్వేస్టేషన్, బస్టాండ్ పరిసరాలను శుభ్రం చేసి ప్రజలకు అవగాహన కల్పించారు. ముందుగా ఆయా ప్రాంతాల్లో ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ సి.ప్రభాకర్‌రాజు, హైదరాబాదు ఎన్ఎస్ఎస్ యూత్ ఆఫీసర్ సైదా రమావత్, ఎస్‌కెయు ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ ప్రొఫెసర్ డి.మురళీధర్‌రావు, ఎస్‌కెయు ఎన్ఎస్ఎస్ పిఎ సిఎం అనురాధ, ఎన్ఎస్ఎస్ ఎల్.ఆదినారాయణరెడ్డి, అశోక్‌కుమార్, భరత్, జీవన్‌కుమార్, ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు సాంబ, అశోక్, అభి, శివ, మునీష్, నారాయణస్వామి, లిఖిత, అంకిత, రేణుక, తదితరులు పాల్గొన్నారు.

రోడ్లను శుభ్రం చేస్తున్న ఎన్ఎస్ఎస్ వలంటీర్లు

ఎస్పీకి బొకే అందజేస్తున్న జెడ్పీ సిఇఒ నిదియాదేవి

ఎస్పీని కలిసిన జెడ్పీ సీఈవో

అనంతపురం క్రైం : ఎస్పీ కేకేఎన్ అన్బురాజన్‌ను జిల్లా పరిషత్ సీఈఓ వైఖోమ్ నిదియాదేవి మంగళవారం మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా పుష్పగుచ్ఛం అందజేశారు.

స్వచ్ఛభారత్ మండల రీసోర్స్ కో ఆర్డినేటర్స్ యూనియన్ అధ్యక్షులుగా ఎర్రనాగప్ప

పుట్లూరు : స్వచ్ఛభారత్ రీసోర్స్ కో ఆర్డినేటర్స్ యూనియన్ మండల అధ్యక్షులుగా పుట్లూరుకు చెందిన ఎర్రనాగప్పను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. మంగళవారం అనంతపురంలో కో ఆర్డినేటర్ల సమావేశం ఏర్పాటు చేసి యూనియన్‌ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షులుగా ఎర్రనాగప్ప, ఉపాధ్యక్షులుగా జయప్రకాశ్, లింగమయ్య, ప్రధాన కార్యదర్శిగా రవి, కార్యదర్శిగా మల్లికార్జున, కోశాధికారిగా దేవరాజు, కార్యవర్గ సభ్యులు శేఖర్, శివశంకర్, శివయ్య, రామకృష్ణ, అనిల్‌కుమార్‌ను ఎన్నుకున్నట్లు ఎర్రనాగప్ప తెలిపారు.

రోడ్డు, డ్రెయినేజీ సమస్యలు పరిష్కరించాలి

ఉరవకొండ : రోడ్డు, డ్రెయినేజీ సమస్యలు పరిష్కరించాలని కోరుతూ పట్టణంలోని ఎన్‌జిఒ కాలనీ మొదటి లైన్ కాలనీవాసులు కోరారు. ఈమేరకు మంగళవారం ఉరవకొండ పంచాయతీ కార్యదర్శి గౌస్‌సాహెబ్‌ను కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అంబేద్కర్ నగర్ టర్నింగ్ నుంచి అయ్యప్ప స్వామి ఆలయం వరకూ 32 అడుగుల రోడ్డు ఉన్నప్పటికీ స్థానికులు ఇళ్ల ముందు కట్టలు కట్టుకోవడంతోపాటు మట్టి వేసుకున్నారన్నారు. దీంతో రోడ్డు ఇరుకుగా మారిందన్నారు. ఇదే రోడ్డులో రేణుమాకులపల్లి, డ్రైవర్స్ కాలనీ, లక్ష్మీనరసింహా కాలనీ ప్రజలు, విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు. వెంటనే ఆయా సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కాలనీవాసులు వెంకటేశులు, అశ్వర్థనారాయణ, ఉమాదేవి, మాధవి, ప్రసాద్, అనిల్‌కుమార్, మహేష్, రత్నమ్మ, రజినీ, తిమ్మారెడ్డి, అయ్యప్ప, తదితరులు పాల్గొన్నారు.

అసిస్టెంట్ ప్రొఫెసర్‌గా డాక్టర్ రమణానాయక్

శింగనమల : మండల కేంద్రంలోని సామాజిక ఆరోగ్య కేంద్రం పర్యవేక్షణ అధికారి, జనరల్ డాక్టర్ రమణానాయక్ అసిస్టెంట్ ప్రొఫెసర్‌గా ఎంపికయ్యారు. దీంతో ఇక్కడి నుంచి బదిలీపై జిల్లాకేంద్రంలోని ప్రభుత్వ జనరల్ ఆస్పత్రి (మెడికల్ కళాశాల)కు అసిస్టెంట్ ప్రొఫెసర్‌గా వెళ్లనున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గతంలో జిల్లా కేంద్రంలోని మెడికల్ కళాశాలలోనే తాను ఎంబిబిఎస్ పూర్తి చేశానన్నారు. అదే కళాశాలకు నేడు అసిస్టెంట్ ప్రొఫెసర్‌గా వెళ్లడం సంతోషంగా ఉందన్నారు. సొంత జిల్లా అయినందున జిల్లా నలుమూలల నుంచి వచ్చే పేదలకు వైద్యం అందించే అవకాశం లభించినందుకు చాలా గర్వంగా ఉందన్నారు.

పంటరుణాలు రెన్యువల్ చేసుకోండి

బుక్కరాయసముద్రం : ఎడిసిసి బ్యాంకులో రైతులు తీసుకున్న క్రాప్ లోన్లను రెన్యువల్ చేసుకోవాలని బ్యాంకు ఛైర్మన్ గువ్వల పెద్ద వెంకటరెడ్డి సూచించారు. మంగళవారం మండల కేంద్రంలోని సొసైటీ కార్యాలయ ఆవరణలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ మార్చి 31వ తేదీలోపు రైతులు క్రాప్ లోన్లను రెన్యువల్ చేసుకోవాలని సూచించారు. రెన్యువల్ చేయకుంటే ప్రభుత్వం నుంచే వచ్చే రాయితీలకు అనర్హులు అవుతారన్నారు. కావున లోన్లు తీసుకున్న ప్రతి రైతూ తప్పనిసరిగా రెన్యువల్ చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో బుక్కరాయసముద్రం సొసైటీ సిఇఒ ముస్తఫా, తదితరులు పాల్గొన్నారు.

రైతుల కోసమే అగ్రిటెస్టింగ్ ల్యాబ్

గుత్తి : రైతన్నలు అభివృద్ధి చెందాలనే ఉద్దేశంతోనే సిఎం జగన్ వైఎస్ఆర్ ఇంటిగ్రేడ్ అగ్రిటెస్టింగ్ ల్యాబ్‌లను నిర్మించారని వైసిపి ఐటి జిల్లా అధ్యక్షులు వై.రాజశేఖర్‌రెడ్డి సూచించారు. మంగళవారం పట్టణంలోని మార్కెట్ యార్డులో ఉన్న వైఎస్ఆర్ అగ్రి టెస్టింగ్ ల్యాబ్‌లో రైతులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైసిపి ప్రభుత్వం జిల్లాలో 13 ల్యాబ్‌లు, నాలుగు ప్రాంతాల్లో రీజినల్ సెంటర్లు ఏర్పాటు చేసిందన్నారు. ల్యాబ్ లో రైతుల విత్తనాల నాణ్యత నిర్ధారణను ఉచితంగా పరీక్ష నిర్వహిస్తారన్నారు. భూమి పరీక్షలతోపాటు విత్తనాలు, ఎరువులు, పురుగుల మందులను పరీక్షలు చేసి నకిలీల బెడదను అరికట్టి రైతులను ఆదుకుంటారని వివరించారు. ఈ కార్యక్రమంలో అగ్రి అడ్వైజరీ బోర్డు ఛైర్మన్ రామరంగారెడ్డి, ఏవో మెహరీన్‌షా బేగం, ఎఇఒలు కృష్ణభగవాన్, రజిత, నాయకులు గోపాల్‌రెడ్డి, రఘునాథ్‌రెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, జ్ఞానేశ్వర్, తదితరులు పాల్గొన్నారు.

ఎపిజిఇఎ డైరీ ఆవిష్కరణ

అనంతపురం కలెక్టరేట్ : ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో రూపొందించిన 2024 నూతన సంవత్సరం డైరీని రోడ్లు భవనాల శాఖ ఎస్ఈ ఓబిరెడ్డి చేతుల మీదుగా ఆవిష్కరించారు. మంగళవారం ఎస్ఈ కార్యాలయంలో డైరీ ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఏపిజిఈఏ జిల్లా అధ్యక్షుడు గోపీకృష్ణ, ప్రధాన కార్యదర్శి ఎస్.రామునాయక్, సాంబశివమ్మ, జిల్లా ఉపాధ్యక్షురాలు జయరామిరెడ్డి, శ్రీసత్యసాయి జిల్లా అధ్యక్షుడు భాస్కర్‌రెడ్డి, అనంతపురం నగర అధ్యక్షుడు రఫీ, జిల్లా కార్యవర్గ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.